

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 232 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 19, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# వాన పడితే వరదలు రోడ్లన్నీ వాగులు





వర్షం ప్రభావంతో శిథిలావస్థలుగా మారుతున్న రోడ్లు

వర్షపు నీరు నిలిచిపోవడానికి ప్రధాన కారణాలు ఏమిటి

డ్రైనేజ్ వ్యవస్థ శిథిలావస్థలో ఉంటున్నందునే రోడ్లపైకి నీళ్లు వస్తున్నాయి

ప్రధాన రహదారుల్లో రవాణా సౌకర్యాలకు పూర్తి అంతరాయాలు కలుగుతున్నాయి

వర్షం ప్రభావం అంతంత మాత్రమే అవ్వుతున్నప్పటికిని ద ప్రజల ఇక్కట్లకు హద్దులులేదు

గ్రామస్థాయి రోడ్లన్నీ బురదకుంపల్లో మునిగితేలాడుతున్నాయి

ఇండ్లమధ్యలో నీళ్లు నిలుస్తుండడం విష జ్వరాలను కారణాలవుతున్నాయి

11 ఏళ్లుగా రోడ్లు నిర్మిస్తూనే ఉన్నారు డ్రైనేజీలను మాత్రం మర్చిపోతున్నారు


ప్రధాన నగరాలలో.... ప్రధాన రోడ్ల పక్కన.... డ్రైనేజీ నిర్మాణాలు లేవు

వాహనాల రద్దీకి వర్షపు నీరే కారణం

డాక్టర్ బరిగెల శివ



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రంలో వర్షపు నీరు వాహనదారుల రవాణా సౌకర్యాలపై తీరనిప్రయాణం కలిగిస్తూ ఊహించని ప్రభావాన్ని చూపిస్తుందని డాక్టర్ బరిగెల శివ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రధాన నగరాలలోని రోడ్లన్నీ వర్షం పడుతున్న సందర్భాల్లో జలమయంగా మారిపోయి వాగులుగా మారిపోయి కొన్ని చోట్లలో గుంతలు పడుతూ వాహనదారులకు తీవ్ర అంతరాయాలు కలిగిస్తుండటమే కాకుండా రవాణా సౌకర్యాలపై పెనుబారాన్ని సృష్టిస్తుందన్నారు.వాస్తవానికి 11 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోవడంతో వర్షపు నీరు పడితే ప్రధాన నగరాలన్నీ నీటి మునిగే స్థాయికి వచ్చాయన్నారు.పరిస్థితుల దృష్ట్యా అనుకోని విధంగా కుండపోత వర్షాలు పడ్డట్లయితే గ్రామాలతో పాటు పట్టణాలు సైతం నీట మునిగడం సునాయాసమైపోతుందన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో పెద్ద ఎత్తున హైవే రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో ప్రచారాలు చేసుకుంటుండగా అంతకు మించిన స్థాయిలో అన్ని రాష్ట్రాల రవాణా శాఖల నిధులను కేంద్ర ప్రభుత్వం ముక్కు పిండి వసూలు చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా లాంటి సంస్థ స్థాపించబడడం హైదరాబాద్ ప్రాంతానికి పూర్తి రక్షణగా నిలుస్తుండడం పట్ల హైడ్రా కమిషనర్ ఐజి ఏవి రంగనాథ్ ను ప్రత్యేకంగా అభినందనలతో ముంచేత్తాలన్నారు. చెరువులు, నాలలు ప్రభుత్వ భూములను రక్షించుకునే భాగంలో

- మిగతా 2లో..

# ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు

అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు

కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు

శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం

కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్

**కొల్లాపూర్,జులై 18(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని

- మిగతా 7లో..





# పిడుగుపాటుకు.. కొడుకు మృతి

ఎగిరి అవతల పడ్డ తండ్రి

**జయశంకర్ భూపాలపల్లి,జులై 18(జై భీమ్ న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో పిడుగుపడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారం గ్రామంలో మొగిలయ్య, సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నాగరాజు డిప్లొమా పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి పొలం పనులకు సహాయం చేసేవాడు. బోరు మోటర్‌ను వెలికి తీసేందుకు తండ్రితో కలిసి నాగరాజు మానేరు నదిలోకి వెళ్లాడు. బోరులోని మోటార్‌ను బయటకు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంది. భారీ శబ్ధంతో నాగరాజుపై పిడుగు పడడంతో అతడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. తండ్రి మొగిలయ్య ఎగిరి రెండు మీటర్ల దూరంలో పడ్డాడు. ఈ ప్రమాదంలో మొగిలయ్య కాలుకు గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# టిడిపి ఎంపిలతో చంద్రబాబు సమీక్ష

పార్లమెంట్‌లో సమావేశాలపై దిశానిర్దేశం

వివరాలు 2లో



# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం

స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది

బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

8



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వాన పడితే "వరదలు" రోడ్లన్నీ "వాగులు"

మొదటి పేజీ తరువాయి

ప్రధాన పాత్రను పోషిస్తున్న హైడ్రా ప్రభావం హైదరాబాద్ ప్రాంతంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో ఉన్నతమైన ప్రభావాన్ని చూపిస్తుందన్నారు.వర్షపు నీరు రోడ్లపైకి రావడానికి గల ప్రధాన కారణం కాలనీలలోని డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుపోవడంతో భూమిపై పడిన వర్షం నీరు నిలువలేక నేరుగా రోడ్ల పైకి వస్తున్నాయన్నారు.కాలనీలో నిలిచిపోతున్న వర్షపు నీటితో ప్రజలు విష జ్వరాల బారిన పడాల్సిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయన్నారు.వర్షపు బారి నుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వాలు కావాల్సిన సహాయక చర్యలు చేపడుతున్నప్పటికిని రోడ్లపై వర్షపు నీరు వర్దల్లాగా పారుతున్న నీటి ప్రభావమే వాగులను తలపిస్తూ రవాణా దారులను సర్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం పెరుగుతున్నప్పటికీ రోడ్ల పక్కన డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కుంటు పడడంతో వర్షపు నీటి రాకపోకలు సామాన్య కాలనీలను ఇబ్బందులకు గురిచేస్తుండడమే కాకుండా ప్రధాన నగరాలను ముంచేత్తుతుందన్నారు. ప్రభుత్వాలు వర్షపాతం ప్రభావాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ఆధ్వర్యంలో హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికిని నీరు నిలుస్తున్న ప్రాంతాలను పూడ్చివేసే విషయంలో ఇటు ప్రజలు అటు ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయన్నారు.చెరువులన్నీ కుదించబడుతుండడం కబ్జాలు చేయబడుతుండడం వర్షపు నీరు రోడ్లపై వరదల్లాగా పారడానికి ప్రధాన కారణం అవుతుండగా చెరువుల కబ్జాలను కట్టడి చేయకపోవడం ప్రభుత్వాల అసమర్థపు పాలనలకు అవకాశాలు కల్పించిన వాళ్ళు అవుతున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాలలోని ముఖ్య కాలనీలన్నీ వర్షపు ప్రభావాన్ని ఏ విధంగా తట్టుకోవాలో అంచనా వేయలేని పరిస్థితిలో రాష్ట్రం ఉందన్నారు.ప్రస్తుతానికి తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా ప్రభావం విజృంభిస్తుండడంతో ఇప్పటివరకు ప్రభుత్వ అంచనాల ప్రకారం 13 వేల కోట్ల రూపాయల ఆస్తులను ప్రభుత్వ భూముల రక్షణ రూపంలో కాపాడినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల పైచిలుకు చెరువులు సుందరీకరణగా తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నతమైన స్థాయికి చేర్చే విధంగా ఒక వైపు పంట పొలాలకు నిరంధిస్తూ మరోవైపు కష్టకాలంలో రైతులకు ఆదుకోవడానికి తోడ్పాటుగా నిలుస్తుండేవన్నారు. ఎప్పుడైతే ఒక్కసారిగా చెరువుల కబ్జాలు మొదలయ్యాయో రాష్ట్ర పరిస్థితులు తీవ్రమైన కష్టాల్లోనికి నెట్టివేయబడుతున్నాయన్నారు. చెరువుల కబ్జాలు అనేటివి, నాలాల కబ్జాలు అనేటివి, వాగుల కబ్జాలు అనేటివి, వొర్రెల కబ్జాలు అనేటివి కేవలం స్వార్థపూరిత భూ కబ్జాదారుల ఆస్తులను పెంచుకోవడానికి మాత్రమే ఉపయోగకరంగా ఉంటుందేమో గాని రాష్ట్రవ్యాప్తంగా వాటి పెనుభారం ప్రభుత్వాలపై, ప్రజలపై,ప్రాంతాలపై, కాలనీలపై ఎక్కడలేని నష్టాన్ని చూపిస్తున్నాయన్నారు. నేటి దినాల్లో హైడ్రా కూల్చివేసిన ఇండ్లన్నీ ప్రధానోచెరువులలో కట్టబడినవేనని వాటన్నిటిని భూ కబ్జాల దళారులు సామాన్యులకు కట్టబెట్టి ఆస్తులు సంపాదించుకొని సమాజంలో చలామణిగా కొనసాగుతూ రాజకీయ నాయకులుగా అవతారమెత్తి సామాన్యుల పాలిట శక్తిదారులుగా మారిపోయారన్నారు.ఒక్క దళారీ భూకబ్జాదారుడు చెరువులను,నాళాలను, వాగులను, వొర్రెలను కబ్జాలను పెట్టుకుంటూ పోతే వాటి వల్ల అమాయకులైన ప్రజలు కాలానుకులంగా మూల్యాలు చెల్లించుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రధాన రోడ్లన్నీ వర్షం నీటితో శిథిలావస్థలో చిందర వందర కావడం వాటి వల్ల ప్రయాణికులు ఎక్కువగా ప్రమాదాల బారిన పడే ఆస్కారం ఉందన్నారు.గంటల తరబడి వాహనాలన్నీ ఎక్కడికి అక్కడే ప్రధాన రోడ్లపై నిలుస్తుండి పోతుండడం గంటలపాటు రవాణా సౌకర్యాలకు అంతరాయాలు కలుగుతుండడం వర్షాపాత ప్రభావం ప్రజలపై ప్రయాణదారులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తుందన్నారు. పట్టణాల పరిస్థితిలే ఈ విధంగా ఉంటే గ్రామాల్లో పల్లెటూర్లలో పరిస్థితిలో ఇంకే విధంగా ఉండాలన్నారు. గ్రామాలలో పల్లెటూర్లలో నైతే వర్షపు నీరును నివారించడానికి ఇంకుడు గుంతలను నిర్మించుకునే పద్ధతులను ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్నరన్నారు.రాను రాను వాటి ప్రభావం తగ్గిపోతుండడంతో గ్రామాల్లో కూడా వర్షం పడితే రోడ్లన్నీ రొచ్చు రొచ్చుగా మారి ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.వర్షపు నీరు, డ్రైనేజీ నీరు,కలుషితమై రోడ్లపై వస్తుండడం వల్ల ఎక్కువ శాతం ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారన్నారు. దానికి తోడు ప్రధాన రోడ్లన్నీ వెడల్పు విస్తీర్ణాన్ని పొడిగించకపోవడంతో రాష్ట్రంలో పెరిగిపోతున్న లక్షల కొద్ది వాహనాల రద్దీని నివారించడంలో ప్రభుత్వము, ప్రభుత్వ శాఖ అధికారుల వల్ల కూడా కావడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న శానిటరీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల డ్రైనేజీ నిర్మాణాలను ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ పోతూ ఉండడం వల్ల రోడ్లపైకి నీటి రాకపోకలకు అంతరాయాలు కలిగే ఆస్కారం ఉందన్నారు.ఒకవైపు వాహనదారుల టాక్సీల రూపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ రూపంలో పన్నుల రూపాలలో రిజిస్ట్రేషన్ రూపంలో వాహన కొనుగోలు జీఎస్టీల రూపాలలో అత్యంత ఖరీదైన సొమ్మును ప్రభుత్వాలు లబ్ధి పొందుతున్నప్పుడు ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం కోసం ప్రధానంగా రాష్ట్రంలో రవాణా సౌకర్యాలను శాంతి భద్రతల మాదిరిగా కాపాడాలన్నారు.వర్షపాతం తుఫాను లాంటివి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న ప్రతి సందర్భంలో సహాయక చర్యలు చేపట్టడంలో పోలీస్ శాఖ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తుండడంతో పాటు కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు నేరుగా రంగాల్లోనికి దిగి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల్ని కాపాడే బాధ్యతలను భుజస్కందాలపై వేసుకుంటున్నారన్నారు.ప్రభుత్వాలు వర్షపాతం ప్రభావం ప్రజలపై పెనుబారాలను సృష్టించకముందే వాతావరణ శాఖల రూపంలో అంచనాలు వేసుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తమవుతూ ప్రజలను కాపాడుకోవాలని సూచించారు.రోడ్లపై ఎక్కువగా ప్రమాదాలు జరగడానికి వర్షపు నీరుతో నిండిపోయిన రోడ్లన్నీ గుంతల మయంగా తయారై వాహనదారుల ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయన్నారు.ప్రజలు కూడా ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎవరి ప్రాంతాన్ని వాళ్లు పరిశుభ్రపరచుకుంటూ అన్ని ప్రాంతాలలో నీరు నిలవకుండా స్వీయ జాగ్రత్తలు పాటించుకోవాలన్నారు.బాధ్యతను మరుస్తున్న ప్రభుత్వాలు, బాధ్యతలు మరుస్తున్న ప్రభుత్వ శాఖలు,బాధ్యతలు మరుస్తున్న ప్రజలు వర్షపాతం ప్రభావం నుండి సమాజాన్ని రక్షించుకోవడంలో వెనుకబడిపోతారన్నారు.ప్రభుత్వాలతో పాటు ప్రభుత్వ వ్యవస్థలతో పాటు ప్రజలు కూడా ముందుకు వచ్చి రోడ్లనిర్మాణాలలో డ్రైనేజీ నిర్మాణాలలో సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

# దివ్యాంగులకు చేసే సాయం దైవ సేవతో సమానం

**వికలాంగులకు హామీలిచ్చారు ఆచరణమరిచారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్ లన్ని పెంచాలి**

**ఆగస్టు13న హైదరాబాదులో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయండి**

**ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాస రావు**



**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న పాలన విధానాలలో సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుండగా దివ్యాంగులు మాత్రం ఎంతో వెనుకబడిపోతున్నారని మేధావి వర్గాలతో పాటు దివ్యంగా సమాజం విలపిస్తుంది.దైవాంశ సంభూతులుగా సహాయ పడాల్సిన ప్రభుత్వాలు హామీలు ఇచ్చి ఆచరణను మారుస్తుండడంతో దివ్యాంగుల అభివృద్ధి వెనుకబడి పోతుంది.ప్రజాసంక్షేమంలో ప్రధానమైనది దివ్యాంగుల సంక్షేమమేనని దానిని విడమరచడం ప్రభుత్వానికి తగదు.సంక్షేమ పదవుల్లో అధికార పదవుల్లో రాజకీయ పదవుల్లో కనీస వాటా లబ్ధి పొందని వర్గం ఏదైనా ఉంది అంటే అది కేవలం వికలాంగుల వర్గమే.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి దివ్యాంగుల పట్ల జాలి చూపి ఆదుకోవాలని వాళ్లకు రావాల్సిన,రాయితీలను, పెన్షన్ను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని పిలుపునిస్తున్న సందర్భంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ పాలన శాస్త్ర ఆచార్యులు పెద్దమళ్ళ శ్రీనివాస్ రావు దివ్యాంగుల సంక్షేమం కోసం దూరదృష్టితో పని చేస్తూ వికలాంగుల అభివృద్ధికి తినలేని కృషి చేస్తున్నారు.శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4000 పెంచాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో రాజకీయ భాగస్వామ్యం కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో వికలాంగుల సంఘం కేయూ ఇంచార్జ్ బోస్కా నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిలుగా పాల్గొన్న డా..పుల్లా.శ్రీనివాస్ డా..మామిడి లింగయ్య మాట్లాడుతూ " కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు.అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు.ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు.పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు.పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న హన్మకొండ జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ అద్దూరి లక్ష్మణ్ మాదిగ తరుణ్ మాదిగ అధిక సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు.

# టిడిపి ఎంపిలతో చంద్రబాబు సమీక్ష

**పార్లమెంట్‌లో సమావేశాలపై దిశానిర్దేశం**

**అమరావతి,జులై 18(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రానికి రావాల్సిన నిధులపై పార్లమెంటులో పోరాటం చేయాలని, అలాగే రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాని ఎంపిలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశర చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం

**మహిళా సంఘాలకు బస్సుల కేటాయిస్తాం**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో రేషన్ కార్డు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, స్టీల్ బ్యాంకు కిట్లను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**






**హన్మకొండ జిల్లా (ఎల్కతుర్తి)జై భీమ్ న్యూస్**

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, మహిళలకు స్టీల్ బ్యాంకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని జిల్లుల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ స్వయంభూ లింగేశ్వర స్వామి దేవాలయం పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. వల్బపూర్ పరిధిలోని ఎస్ ఆర్ ఆర్ ఫార్మసీ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై మాట్లాడుతూ భవిష్యత్ తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా భావించాలని కోరారు. పుట్టినరోజు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషుల గుర్తుగా మొక్కను నాటి సంరక్షించాలన్నారు. అనంతరం వల్బాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. దండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించే అంగన్వాడీ కేంద్రం భవనానికి మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బావుపేట గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దామెరలో తాగునీటి పైపులైన్ ప్రారంభోత్సవాన్ని చేశారు. అనంతరం ఇదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎల్కతుర్తి లో రూ. 20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సాయి గార్డెన్స్ లో నిర్వహించిన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, స్టీల్ బ్యాంకు వస్తువుల పంపిణీ కార్యక్రమ సభలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని, అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు, ఉన్న రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్ల ను జత చేస్తూ కార్డులను ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. పదేళ్లలో ఎల్కతుర్తి మండలంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో ఇప్పటివరకు 431 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు పురోగతిలో ఉన్నాయని అన్నారు. కొత్తగా ఎవరైనా లబ్ధిదారులు ఉన్నట్లయితే వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సులను నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళా సంఘాలకు అందించేందుకు 150 బస్సులు కొన్నామని, మరిన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, మరిన్ని బస్సులు కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి మండల సమైక్యకు బస్సును కేటాయిస్తామన్నారు. బస్సులకు మహిళా సంఘాల సభ్యులే యజమానులుగా ఉంటారని పేర్కొన్నారు. అంతకుముందు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత ఎల్కతుర్తి మండల సమాఖ్యకు బస్సును కేటాయించాలని మంత్రిని కోరగా ఇదే వేదికపై మంత్రి స్పందిస్తూ మండల సమైక్యకు బస్సును కేటాయిస్తామని ప్రకటించారు. ప్లాస్టిక్ వినియోగంతో అనేక అనర్థాలు కలుగుతున్నా యని అన్నారు. ప్లాస్టిక్ ను అసలే వినియోగించవద్దని వాటి స్థానంలో స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు, స్టీలు వస్తువులనే వినియోగించాలని కోరారు. తన తండ్రి పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ పేరిట స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, మగ్గులు, గంటెలు, చెంచాలు సహా పదమూడు రకాల స్టీల్ సామగ్రిని మహిళా సంఘాలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో 41 మహిళా సంఘాలు ఉండగా ఇందులో 23 సంఘాలకు స్టీల్ బ్యాంకు ను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందిస్తున్న స్టీల్ వస్తువులను మహిళా సంఘాలు గ్రామాలలో ఏ ఫంక్షన్ జరిగినా వాటిని వినియోగించాలన్నారు. గ్రామాల్లోకి ప్లాస్టిక్ రానీయవద్దని సూచించారు. ఎల్కతుర్తి లో 50 హోటల్స్ ఉన్నాయని, ప్రతి హోటల్కు 100 చొప్పున స్టీల్ గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలుకతుర్తి మండలంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఎల్కతుర్తి జంక్షన్ ను అభివృద్ధి చేశామని, సబ్ స్టేషన్ ను తీసుకువచ్చామన్నారు. మహిళల కోసం వివిధ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో హానుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. కార్డు దారులకు సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను, స్టీల్ బ్యాంకు వస్తువులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఆర్డిఓ మేన శ్రీను, స్థానిక తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఇతర అధికారులతో మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భేతాళ కథల్లా బిఆర్ఎస్ అవినీతి!

కాళేశ్వరంపై కట్టుకథలు...ఫోన్ ట్యాపింగ్‌పై పిట్టకథలు...కారు రేసింగ్‌పై దబాయింపులు..అప్పులపై కాలర్ ఎగవేతలు...ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అవినీతి కథలు భేతాళ కథల్లా తోసుకుని వస్తున్నాయి. కెసిఆర్ కుటుంబ పాలనలో జరగని అవినీతి లేదు. వారి బాగోతం అంతాఇంతా కాదు. అవన్నీ పక్కన పెట్టి మళ్లీ అధికారంలోకి రావడమెలా అన్నదే ఇప్పుడు వారు వేసుకున్న స్కెచ్. ప్రజలను మరోమారు బురిడీ కొట్టించాలి. తెలంగాణ సెంటిమెంట్‌ను రగిలించాలి. ఈ పద్దతిలో బిఆర్ఎస్ రాజకీయాలు నడుస్తున్నాయి. పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, అక్రమంగా వేలకోట్లు సంపాదించి...రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. రేవంత్‌ను విమర్శించడం, కాంగ్రెస్‌ను విమర్శించడంపనిగా పెట్టుకున్నారు. గంట్‌ఓ అంశంతో తెరపైకి వస్తున్నారు. ఓ వైపు కెటిఆర్, మరోవైపు హరీష్ రావు..మధ్యలో కొందరు అప్పుడప్పుడూ వస్తుంటారు. వీరికంతా ఒకటే...విమర్శలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి. అర్జంటుగా గద్దెనెక్కాలి అన్న యావ. మరీముఖ్యంగా కెటిఆర్ ఈ విషయంలో చాలా తొందరగా ఉన్నారు. అందుకే మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది. దీనిని భరించలేక పోతున్నారు. 18 నెలలు దాటడంతో ఇంకెంతకాలం అన్న రీతిలో అపసోపాలు పడుతున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. కాంగ్రెస్ అవినీతి చేస్తే విమర్శించాల్సిందే. కానీ అవినీతిపరులు కాదు. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. విచారణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. వాటికి సమాధానం చెప్పే ధైర్యం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయించి అమలు చేస్తోంది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. అప్పుడే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్న విషయాన్ని గమనించడం లేదు. అధికారమత్తులో పడ్డవారికి ప్రజల ఈజడింపులు కనిపించడం లేదు. ఉతికి ఆరేసినట్లు ఓడించినా బుద్ధి తెచ్చుకోవడం లేదు. కొందరు ఎమ్మెల్యేలు జారుకున్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమన్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. కాళేశ్వరం అవినీతిలో ఇప్పటికే ఇంజనీర్లు పట్టుబడ్డారు. వారే వేలకోట్లు పోగేస్తే..ఇక అసలునాయకులు ఎంత బొక్కారో ప్రజలు గమనించాలి. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇక్కడ కాంగ్రెస్‌తో ప్రేమతో పట్టం కట్టలేదని గుర్తించాలి. ముందుగా అర్జంటుగా బిఆర్ఎస్‌ను సాగనంపే ప్రక్రియలో కాంగ్రెస్‌కు ఓటేశారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి చూపారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. అది కూడా అరకొర రైతులకే లబ్ధి చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది.ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని బజారున పడేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో సమాధానం చెప్పిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబసభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేయాల్సిందే. అలా చేయకుంటే కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. అప్పులు తగ్గింఉకునే క్రమంలో కొన్న పథకాల అమలును కూడా సమీక్షించాలి. గుదిబండ పథకాలకు పాతరేయకుంటే తెలంగాణ మరింతగా అప్పుల్లో కూరుకుపోగలదు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త అవసరం

**ఏలూరు,జూలై18(జై భీమ్ న్యూస్):**

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధాన్ని నివారించకపోతే ప్రజలు వ్యాధులబారిన పడాల్సి వస్తుందన్నారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్‌డీలు గ్రామాల్లో పారిశుద్ధ్యంపై తగిన దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రైన్ల నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడానికి పంచాయతీ అధికారులే కారణమన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖాధికారులు గుత్తేదారులతో పనులను చేయించాలన్నారు. ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి ఏ పనులు పెండింగులో ఉన్నాయో తెలియజేస్తే పైఅధికారులతో తాను మాట్లాడి అనుమతులు మంజూరు చేయిస్తానని చెప్పారు.

# ఎడ్యుకేషన్ "విభాగంలో" అసలేం జరుగుతుంది







**అసలైనోల్లను శిక్షించకుండా ఉపేక్షించడం ఏంది**
**ఎక్కడ చూసినా వికలాంగులే అగ్గువగా దొరుకుతున్నారా !**
**డాక్టర్ రణధీర్ రెడ్డికి మించి పదింతలు మోసగించినోల్లపై చర్యలు ఉండవా ?**
**మోడరేషన్, స్క్రాప్స్ కమిటీ నివేదికపై చర్యలు ఎక్కడ**
**కమిటీ సభ్యులే పాత అధికారులను కాపాడుతున్నారా ?**
**"సాక్షా"త్తుగా మోసం చేసింది ఎవరు.... చర్యలు ఎవరుపై తీసుకుంటున్నారు.....**
**గతంలో పదుల సంఖ్యలో కమిటీలు వేయబడగా నేటి వరకు చర్యలు కానరావడంలేదు**
**"మంచ" మంచి "మోసాలను చేసినోళ్లను మామూలుగానే వదిలేస్తున్నారు**
**వీసీ చుట్టూ తిరుగుతున్న పాలనాధికారులలో మహిళా వ్యామోహం కలిగినోళ్లు ఎంతమంది**
**50 సంవత్సరాల కాకతీయ విశ్వవిద్యాల చరిత్రలో 100కు పైగా అధికారులు మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారు**

**కేయూ క్యాంపస్ జై భీమ్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో వికలాంగులపై దినదినానికి దాడులు పెరుగుతూనే ఉన్నాయి.విద్యా విభాగం కళాశాలకు చెందిన కాంట్రాక్ట్ అధ్యాపకుడు,మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ రణధీర్ రెడ్డిని విధులకు హాజరు కావద్దని తన కాంట్రాక్టు ఆర్డర్ సమయం పూర్తై రెన్యువల్ కాకపోవడంతో కళాశాల ప్రిన్సిపల్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సమక్షంలో డాక్టర్ రణధీర్ రెడ్డికి తెలుపడంతో అట్టి విషయం విద్యార్థులకు తోటి అధ్యాపకులకు పాకిపోవడంతో "సాక్షాత్తు" అవమానం జరిగిందని భావించిన డాక్టర్ రణధీర్ రెడ్డి ఎంతో మనోవేదన పడుతున్నాడు.విద్యా విభాగంలో బిఓఎస్ అకౌంట్స్ కు సంబంధించిన అధికారిక డబ్బులు కారణం లేకుండా తీసుకొని వ్యక్తిగత ఖర్చులకు వాడుకున్నట్లుగా గతంలో డాక్టర్ రణధీర్ రెడ్డిపై అభియోగం కలదు. సుమారుగా 8 లక్షల 50 వేల ఒక వంద రూపాయలను బిఓఎస్ అకౌంట్స్ నుండి పలుమార్లు విడుదల చేసినట్లు ఆధారాలు కలవు.తిరిగి 25 వేల ఇంట్రెస్ట్ తో ఎనిమిది లక్షల 75 వేల (100 )వంద రూపాయలను బిఓఎస్ అకౌంట్లో జమ చేసిన మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ రణధీర్ రెడ్డి బాధ్యతలలో నుండి తప్పుకున్నాక మూడు రోజుల తదనంతరం అకౌంట్స్ ని క్లోజ్ చేసినట్టు అభియోగం ఉండడంతో డాక్టర్ రణధీర్ రెడ్డిపై ప్రస్తుత ప్రిన్సిపాల్, ప్రస్తుత బిఓఎస్ సిఫారసుల మేరకు వీసీ రిజిస్ట్రార్ల ఆదేశాలతో కమిటీ వేయడం జరిగింది.ఉన్నఫలంగా విచారణను లోతైన కోణంలో అధ్యయనం చేస్తూ విచారిస్తున్న కమిటీ సభ్యులు విద్యావిభాగానికి సంబంధించి కమిటీలో పొందుపరచిన అంశాల ప్రాతిపదికన సంబంధిత విషయాలకు అనుబందులైన అధికారుల జాబితాను విచారించడానికి సిద్ధపడి వ్యక్తిగతంగా పిలిపించి కమిటీ ముందు విచారిస్తూ స్టేట్మెంట్స్ను రికార్డ్స్ చేశారు. కొంతమంది అధికారులను విచారిస్తున్న సమయంలో విద్యాలయ అధికారులు మధ్యస్థంగా మరో కమిటీ వేసి అకౌంట్స్ కమిటీ, మోడరేషన్ కమిటీ అంటూ విడదీసి మోడరేషన్ స్క్రాప్స్ కమిటీలో ఉన్న బాధ్యులకు(అధికారులకు) రక్షణ కల్పించే విధంగా డాక్టర్ రణధీర్ రెడ్డిని ఒంటరి వాడిని చేసి మధ్యస్థంగా అకౌంట్స్ కమిటీ వేయడం విచారకరంగా ఉంది.ముఖ్యంగా మోడరేషన్ రికార్డ్స్ కమిటీలో స్క్రాప్స్ (అమ్ముకున్న) వేలం వేసిన గత రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి విశ్వవిద్యాలయంలో అత్యంత ప్రధానమైన రెండవ స్థానంలో కొనసాగి అనుమతులు లేకుండా కళాశాల ప్రిన్సిపాల్ కు సమాచారం ఇవ్వకుండా నేరుగా విద్యావిభాగ కళాశాలకు సంబంధించిన స్క్రాప్స్ ను సుమారుగా 8లక్షలకు 50 వేలకు పైగా టెండర్ నియమాలను పాటించకుండా అమ్మకానికి పెట్టి కొనసాగించిన విధానం నేటికీ బయటికి పొక్కకుండా ఉంచుతుండడంతోపాటు రహస్యంగా జరిగిన కమిటీ విచారణ అధికారికంగా విశ్వవిద్యాలయ అధికారులకు కమిటీ సభ్యులు నివేదిక రూపంలో సమర్పించబడినప్పటికిని మోడరేషన్ కమిటీ స్క్రాప్స్ రికార్డును అనుమతులు లేకుండా,టెండర్ లేకుండా వేలానికి పెట్టిన ఆచార్య మల్లారెడ్డిపై చర్యలు తీసుకోకుండా విశ్వవిద్యాలయ అధికారులు ఎందుకు వదిలేస్తున్నారన్నది విశ్వవిద్యాలయంలో వెయ్యి గొంతుకల ప్రశ్నగా మిగిలిపోయింది.అసలు ఆ డబ్బులు ఎటు మళ్ళించబడ్డాయి ఎవరి అకౌంట్లో జమ చేయబడ్డాయి టెండర్ విధానము,డబ్బులు తర్జుమా చేయబడిన అకౌంట్స్ ఆధారాలు తేదీలతో సహా సోదాలు నిర్వహింపజేసి రికార్డులను లోతైనకోణంలో పరిశీలిస్తూ కేయూ అధికారులు,కమిటీ సభ్యులు బయటపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.దానితోపాటు ప్రస్తుత అకుట్ అధ్యక్షులు ఆచార్య వెంకటరామిరెడ్డి గతంలో రిజిస్ట్రార్ గా పనిచేసిన సందర్భంలో మోడరేషన్ విధానం నిర్వహించకుండానే రిజిస్ట్రార్ హోదాలో ఉండి విద్యా విభాగానికి బివోఎస్ గా పనిచేసి నోట్ అనుమతులు తీసుకోకుండా, మోడరేషన్ డబ్బులు స్వీకరించినట్లు ప్రస్ఫుటంగా ఆధారాలన్నీ విద్యా కళాశాల విభాగంలో ఉన్నప్పటికిని అట్టివి పూర్తి ఆధారాలు కమిటీ విచారణలో వెలువడ్డప్పడికి హోదాలో పెద్దవాళ్లైనందునే విచారించి వదిలేశారని విశ్వవిద్యాలయంలో జోరుగా చర్చ సాగుతుంది."సాక్షా"త్తుగా విచారణను కొనసాగించిన కమిటీ సభ్యులు,విశ్వవిద్యాలయ ఉన్నత అధికారులే వాళ్లను కాపాడుతున్నారని అదే సందర్భంలో కేవలం వాల్లను కాపాడడం కోసమే రెండు కమిటీలు వేయించి మేధావి తెలివిని ప్రదర్శించారని విశ్వవిద్యాలయం మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.డాక్టర్ రణధీర్ రెడ్డి మూడు సంవత్సరాలుగా విద్యా విభాగం కళాశాల ప్రిన్సిపాల్ గా కొనసాగుతూ ఆచార్య వృత్తిలో కొనసాగిన ప్రిన్సిపాల్లకు బదులుగా సంవత్సరానికి మూడు లక్షల చొప్పున కాంటినెన్సీ ఫండ్ ఆదా చేస్తూ 9 లక్షల రూపాయలను మూడు సంవత్సరాలలో విద్యా విభాగానికి ఆదా చేసినాడు. ఎంఈడి కోర్స్ మధ్యంతరంగా నిలుపుదల చేయబడుగా ఎన్సిటీఇ , యూజిసి,రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయాల చుట్టూ గత్తి గత్తి తిరిగి అనుమతులను తెప్పించి కోర్సులను పున:ప్రారంభించుటలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించి విశ్వవిద్యాలయ విద్యా విభాగ కళాశాలకు చెందిన ఎంఈడి కోర్స్ ను కాపాడినారు.

**అధికారుల నిజాయితీకి అగ్ని పరీక్ష..**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని విద్యా విభాగంలో గెస్ట్ అధ్యాపకుడు ఆకుల శ్రీనివాస్ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా మాట్లాడినాడని విద్యార్థులంతా కాకతీయ విశ్వవిద్యాల రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంకు లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించినప్పటికి ఇప్పటివరకు కమిటీ వేయకపోవడం ఒక కారణమైతే కఠినమైన చర్యలు తీసుకోకపోవడం మరొక కారణం కాగా అదే అదునుగా చూసుకొని తనపై రిజిస్ట్రార్ కు వినతి పత్రం ఇచ్చిన విద్యార్థుల పట్ల కఠినాతి కఠినంగా వ్యవహరిస్తూ గెస్ట్ అధ్యాపకుడు అయ్యుండి విభాగంలో పరిపరి విధాలుగా రాజకీయాలకు పాల్పడుతూ విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్నాడని నాలుగు గంటల పాటు విభాగంలోని విద్యార్థులు ధర్నా నిర్వహించిన సంఘటనపై ఇటు ప్రిన్సిపాల్ అటు అధికారులు మౌనంగా ఉండటాన్ని విశ్వవిద్యాలయం మేధావులు ఏమనుకోవాలి.ఎంఈడి విద్యార్థులకు షాట్ అప్ అటెండెన్స్ చూపిస్తూ పరీక్షలకు అనుమతించేది లేదని తేల్చి చెప్పేస్తున్న విద్యా విభాగ కళాశాల ప్రిన్సిపల్, అధికారులు ఒక్కరోజు కాలేజీకి రాని బి.ఎడ్ రెండవ సెమిస్టర్ విద్యార్థులు సమ్మలాల్ దీపికలను పరీక్షలు రాయుటకు ఎందుకు అనుమతించారో ఎవరికి అంతుపట్టడం లేదు.2014 నుండి 2025 వరకు46 బి.ఎడ్ కాలేజీల అప్లికేషన్ అనుమతుల కోసం విచారణ కమిటీలు సిద్ధపరచిన నివేదికలను కళాశాల ప్రిన్సిపల్స్ విశ్వవిద్యాల అధికారులు మంజూరు చేసిన అనుమతులను పత్రిక ముఖంగా వీసీ రిజిస్ట్రార్లు వెల్లడించాల్సిన అవసరం ఉంది.చాలా కళాశాలలు బయోమెట్రిక్ సిస్టంను అనుసరించకపోగా సొంత భవనాలు లేక ఫుల్ టైం అధ్యాపకులు లేక నామమాత్రంగా కళాశాలలను నడుపుతున్నప్పటికి అనుమతులు ఎలా పొందుతున్నారో ప్రస్తుతం కేయూను పాలిస్తున్న అధికారులు వివరించాలి.విద్యావిభాగ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ రణధీర్ రెడ్డితో పాటు మోడరేషన్ కమిటీ విచారణలో బాధ్యులైన ఆచార్య మల్లారెడ్డి ఆచార్య వెంకటరామ్ రెడ్డి లకు తదుపరి చర్యల నిమిత్తము షోకాస్ నోటీసులు ఇవ్వకపోవడం కమిటీ చైర్మన్ విద్యా విభాగ కళాశాల ప్రిన్సిపల్, కేయూ అధికారులకు లిఖితపూర్వకంగా ఎందుకు రాయలేదో విశ్వవిద్యాలయ సమాజానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.19 మే 2023న విద్యా విభాగ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు సుమారు 156 అప్లికేషన్లో భాగంగా 13 మంది అధ్యాపకులను నియామకం చేపట్టుకోగా అందులో ప్రస్తుత డీన్ గత ఏఆర్,గత వీసి సామాజిక వర్గానికి చెందిన ఏడుగురు అధ్యాపకులను జనరల్ కేటగిరీలో ఏ మెరిట్ ఆధారంగా నింపారో అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది మెరిట్ ,రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా 13 మందిని ఏ విధమైన కోటాలలో నింపారో ప్రత్యేకమైన కమిటీ వేసి విచారణ చేయాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం బీఓఎస్ గా కొనసాగుతున్న డాక్టర్ విజయలత సుమారు పది సంవత్సరాల కాలం పాటు విద్యా విభాగ కళాశాలలో బిఓఎస్ గా కొనసాగిన చరిత్ర ఉందని విశ్వాసనీయ సమాచారం ఆధారంగా తెలుస్తున్నప్పటికీ పది సంవత్సరాల కాలంలో కళాశాల అప్లికేషన్ అనుమతులలో మోడరేషన్ రికార్డుల పరిశీలనలో అవలంబించిన విధివిధానాలపై బిఓఐ సిద్ధపరచిన నివేదికల ఆధారాలపై ప్రత్యేక విచారణ కమిటీ వేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.మోడరేషన్ రికార్డుల ఆలస్య రుసుము ఏ ఏ కాలేజీలకు ఎంతెంత వేశారో విభాగంలోని ఇన్వార్డ్, అవుట్వాడ్ రికార్డుల ఆధారంగా డీడీ ల రూపంలో విద్యా విభాగం బిఓఎస్ అకౌంట్లో జమ ఐన డబ్బుల వివరాలపై క్షేత్రస్థాయి విచారణ కొనసాగించాల్సిన అవసరం ఉంది.చాలా ప్రాముఖ్యంగా పరిగణించాల్సిన విషయంలో ఒకటైన కాకతీయ విశ్వవిద్యాలయ భూముల రక్షణ కమిటీలో 2019 నుండి పాలకమండలి సభ్యులుగా 2024 నుండి పాలనాధికారులుగా రిజిస్ట్రార్ హోదాలో ఆచార్య మల్లారెడ్డి డివో హోదాలో ఆచార్య వాసుదేవ రెడ్డి , డీన్ కం ప్రిన్సిపల్ హోదాలో ఆచార్య మనోహర్ లతోపాటు మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వెంకటరామ్ రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయ భూములకు భూసర్వే చేయించి నివేదిక తెప్పించి కాకతీయ విశ్వవిద్యాల భూములను క్షేత్రస్థాయిలో కబ్జాలు కొనసాగించిన కరుడుగట్టిన భూకబ్జాదారున్ని శాశ్వతంగా ఉద్యోగంలో కెల్లి తొలగిస్తూ ఈసీలో తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సదరు భూకబ్జాదారున్ని తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనికేయూ భుకబ్జాల పరంపరను కొనసాగింపజేస్తున్న పలు ప్రధాన కమిటీలలో ప్రధాన సభ్యులుగా ఐదేళ్లపాటు కొనసాగుతూ భూకబ్జాదారులపై తీసుకున్న చర్యలు ఏమిటో నివేదికల ఆధారంగా ఎంత శాతం భూమిని కాపాడినారో ఏఏ శాఖలకు భూకబ్జాదారులపై చర్యల కొరకు లేఖలు రాశారో వివరాలు వెల్లడించాల్సిన సమయం ఆసన్నమైంది.కాకతీయ విశ్వవిద్యాలయంలో అడ్వాన్స్ ల రూపంలో ఇప్పటివరకు కొన్ని కోట్ల రూపాయలను తీసుకున్న ఉద్యోగులు తిరిగి వాటిని చెల్లించకపోగా అవినీతి అక్రమాలకు పాల్పడిన పలువురు పాలన అధికారులపై కమిటీలు వేసి నివేదికలు తీసుకొని చర్యలు తీసుకోకుండా ఉన్నపలంగా ప్రస్తుత కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలనలో పాలన అధికారులుగా కొనసాగిస్తూ యూనివర్సిటీని భ్రష్టు పట్టిస్తున్నది ఎవరని విశ్వవిద్యాలయ విద్యార్థి సమాజం ముక్తకంఠంగా ప్రశ్నిస్తుంది.విద్యా విభాగానికి చెందిన బి ఓఎస్ అకౌంట్స్ నుండి తీసుకున్న డబ్బులకు ఇంట్రెస్ట్ తో సహా తిరిగి చెల్లించిన విద్యా విభాగ మాజీ ప్రిన్సిపాల్ వికలాంగుడైన డాక్టర్ రణధీర్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోని తనను ఉద్యోగములోకెల్లి తొలగించి తన జీవితాన్ని నాశనం చేయాలని పన్నాగం పన్నుతున్న అధికారులకు ఇతర అధికారులపై చర్యలు తీసుకోవడంలో కూడా అదే ఉచ్చుకతను ప్రదర్శించాలని విద్యా విభాగకళాశాలలోని విద్యార్థులు విశ్వవిద్యాలయ విద్యార్థి మేధావులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

**ప్రమాదంలో కేయూ విద్యా విభాగ కళాశాల..**

భారతదేశ విద్యా కమిషన్ సంస్థలలో ఒకటైన ఎన్సిటిఈ 463 వ సమావేశపు మీటింగ్లో దేశవ్యాప్తంగా 12 విద్యావిభాగానికి సంబంధించిన కళాశాలల అనుమతులు రద్దు చేస్తూ నిర్ధారించింది తెలంగాణలో భద్రాచలం ప్రాంతానికి చెందిన ట్రైబల్ వెల్ఫేర్ విద్యా కళాశాలను రద్దుపరిచింది.ఎన్సిటిఈ చట్టం 1993 ప్రకారం ఆయా కళాశాలల అనుమతులను రద్దు చేస్తూ సమావేశంలో నిర్ణయించారు.త్వరలో కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా విభాగ కళాశాలను రద్దు పరచబోతున్నట్లు విశ్వాసనీయ సమాచారం.అర్హత కలిగిన రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం ఇప్పటికే ఎన్సిటిఈ కి కేయూ విద్యార్థులు మెయిల్స్ ద్వారా వినతి పత్రాలు సమర్పించడంతో తక్షణమే రానున్న సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయ బి.ఎడ్, ఎంఈడి,కోర్సుల అనుమతులను రద్దు పరుస్తుండడంతో విశ్వవిద్యాలయ పరిధిలో ఉన్నటువంటి 46 కళాశాలపై రద్దు ప్రభావం పడే ఆస్కారం పక్కాగా కనిపిస్తుంది.కాకతీయ విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ కళాశాలలో జరుగుతున్న పరిణామాల దృష్ట్య వికలాంగునిపై మాత్రమే చర్యలు తీసుకొని మిగతా ఆచార్యులను సురక్షితంగా కాపాడడంలో కమిటీ సభ్యులు, అధికారులు ప్రోత్స హిస్తున్న క్రియాశీలక పాత్రపై జై భీమ్ సంస్థ, జై భీమ్ టీవీ పత్రిక ఆధ్వర్యంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతుంది లేనిపక్షంలో సంపూర్ణమైన ఆధారాలతో విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కారకులైన వ్యక్తులపై కాకతీయ విశ్వవిద్యాల అధి కారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల తగిన రీతిలో చర్యలకు పూనుకునేలా చేస్తామని హెచ్చరిస్తున్నాం.



**– బండారి సుమన్ జై భీమ్ హన్మకొండ కేయూ ఇంచార్జ్**

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



గ్రేటర్ వరంగల్ కాజీపేట లోని నారాయణ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల జోనల్ డి.జి.ఎం. రిజ్వానఇమ్రాన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఏట ఆషాఢ మాసంలో వచ్చే బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి కి నిదర్శనమని, బోనాల చరిత్ర 18 వ శతాబ్దం నాటిదని, స్థానిక కథనాల ప్రకారం 1813లో సికింద్రాబాద్ లో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు, ప్రజలు ఉజ్జయిని మహంకాళి దేవిని ప్రార్థించారని, ఆ తర్వాత ఈ వ్యాధి తగ్గిందని, ప్రజల విశ్వాసమని అప్పటి నుండి ఈ పండుగను తెలంగాణ రాష్ట్రంలో జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్.ఐ. ములుపోజు శ్రీనివాసాచారి, జోనల్ కో. ఆర్డినేట్ లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, పాఠశాల ప్రిన్సిపాల్ తేజావత్ అనిత, వైస్ ప్రిన్సిపాల్ అనూష, మౌనిక, సాఫ్ట్ స్కిల్ ఉపాధ్యాయురాలు పోగుల వీణ కుమారి, ఏవో. గుంపుల చేరాలు, పి.ఇ.టి. ఘనశ్యాం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ సతీమణి మృతికి సంతాపం తెలిపిన జంగా రాఘవరెడ్డి





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాజిపేటలో 63వ డివిజన్ కు చెందినా మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి సతీమణి గుంటి కనక ధారా గురువారం రాత్రి మరణించడం జరిగింది. విషయ తెలుసుకున్న తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి శుక్రవారం రోజున వారి నివాసానికి వెళ్లి గుంటి కుమారస్వామి సతీమణి గుంటి కనక ధారా భౌతిక ఖాయానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి తన ప్రఘాడ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతున్ని కోరారు.

## ఆర్టీసీ కాలనీలో పార్కు స్థలంపై అక్రమ నిర్మాణాల పరిశీలన



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి 66వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో పార్కు స్థలంపై అక్రమంగా జరుగుతున్న నిర్మాణం సంబంధించి కమిషనర్ కి, మేయర్ కి గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు ఇవ్వడంతో, టౌన్ ప్లానింగ్ అధికారుల వచ్చి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అధికారులతో కలిసి పరిశీలించి, పార్కు స్థలాన్ని కాపాడే చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

## టైగర్ ఎన్ క్లోజర్‌లో తెల్ల పులిని సందర్శనార్థం జూ పార్క్‌లో వదిలిన మంత్రి కొండా సురేఖ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హన్మకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్ నందు, నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్ లోకి విడుదల చేయడం జరిగింది. అలాగే జూలోని జంతువుల సమాచారం తెలుసుకొనుటకు ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్స్, చాట్ బాట్ మరియు వన మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, జూ పార్కును మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు.

# ప్రముఖ కంపెనీ బ్రాండ్లతో నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్టు





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్, హన్మకొండ,కెయూసి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ కంపెనీ బ్రాండ్లల్కైన పాలీకాబ్, వి.గార్డ్, గోల్డ్‌మెడల్, ఫీనోలెక్స్, చార్‌భుజా, యాంఖర్, లీగ్రాండ్ కంపెనీలకు సంబందించిన నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు విక్రయిస్తున్న అరుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్‌ఫోర్స్ మట్టెవాడ, కేయూసి, హన్మకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుల నుండి సుమారు 32 లక్షల విలువగల నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు (కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులు), ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులు అరెస్టు చేసిన నిందితులు..**

పొనమారం చౌదరీ(30), పెడగపల్లి డబ్బాలు, హన్మకొండ, రాజ్‌పురోహిత్ బీరుసింగ్(60), రామన్నపేట, వరంగల్, కాంతిలాల్(34), పెగడపల్లి డబ్బాలు, హన్మకొండ, పురోహిత్ శ్రవణ్‌కుమార్ (28), హైదరాబాద్, పురోహిత్ భరత్‌కుమార్(35), హైదరాబాద్, అమృత్ జైన్(42), హైదరాబాద్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా వివరాలను వెల్లడిస్తూ. వరంగల్ ట్రై సిటి పరిధిలో నకిలీ ఎలక్ట్రికల్స్ వస్తువులను విక్రయించేందుకుగా నగరానికి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ విభాగానికి అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసుల అధ్వర్యంలో వరంగల్ జె.పి.యన్, రోడ్‌లోని మహేంద్ర ఎంటర్‌ప్రైజెసన్, హన్మకొండలోని హనుమాన్ నగర్‌లోని శ్రీఆర్‌బుదా ఎలక్ట్రికల్స్ మరియు సానిటరీ, కేయూసి పరిధిలో కెయూ రోడ్డులోని సాయి గణేష్ ఎలక్ట్రికల్స్ షాపుల్లో ఒకే సమయంలో పోలీసులు దాడులు నిర్వహించగా ప్రజలను మోసం చేస్తూ నాణ్యత లేని, ప్రముఖ కంపెనీ బ్రాండ్ల పేర్లతో నకిలీ ఎలక్ట్రికల్స్ వస్తువుల్కైన కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులను విక్రయిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించడం జరిగింది. దీనితో పోలీసులు దాడులు నిర్వహించిన మూడు షాపుల నుండి పెద్ద మొత్తంలో నకిలీ ఎలక్ట్రికల్స్ గృహోపకరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మహేంద్ర ఎంటర్‌ప్రైజెస్‌లో సూమారు 10లక్షల 37వేలు, శ్రీఆర్‌బుదా ఎలక్ట్రికల్స్, సానిటరీ దుకాణంలో 44 వేలు, సాయి గణేష్ ఎలక్ట్రికల్స్ దుకాణంలో సుమారుగా 20 లక్షల 70 వేల విలువగల నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో ఈ మూడు దుకాణాలకు చెందిన యజమానులతో పాటు, నకిలీ సామాను విక్రయించేందుకు వచ్చిన నిందితుల్లో కేయూసి పరిధిలో ఇద్దరు, మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని, పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ఒకడ్కైన పురోహిత్ భరత్ కుమార్‌పై హైదరాబాద్‌లో గతంలో మూడు కేసులు నమోదు కాగా, మరో ఇద్దరు నిందితులు పొనమారం చౌదరీ, కాంతిలాల్‌పై కెయూసి, హన్మకొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలో గతలో ఒకటి చోప్పున కేసులు నమోదు అయినట్లు డిసిపి తెలియజేసారు.

**ప్రజలకు విజ్ఞప్తి..**

నిందితులు ప్రఖ్యాత కంపెనీల నకిలీ ఉత్పత్తులను తయారు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నారని, నకిలీ ఉత్పత్తులను గుర్తించడం ప్రజలకు కష్టమవుతుందని, ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రికల్ గృహోపకరణ ఉత్పత్తులను అధికారిక అవుట్‌లెట్‌లలో మాత్రమే కొనుగోలు చేయాలని అభ్యర్థించారు. అంతేకాకుండా, సంబంధిత కంపెనీలు తమ యొక్క ఉత్పత్తులకు సంబంధించిన అవసరమైన సమాచారాన్ని వార్తాపత్రికలలో మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచురించడం ద్వారా ప్రజలకు నిజమైన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వీలు కల్పించాలని కూడా అభ్యర్థించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన వరంగల్ ఏ.ఎస్పీ శుభం, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సార్ల రాజు, కెయూసి, మట్టేవాడ, హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, గొపి, శివకుమార్, ఎఎఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆర్.ఎస్.ఐ భానుప్రకాశ్, ఏ.ఎస్.ఐలు రాజేశ్వరీ, ఉప్పలయ్య, కానిస్టేబుళ్లు సురేష్, సురేందర్, సాంబరాజులను డిసిపి అభినందించారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**మంత్రి కొండా సురేఖ**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంపరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి సురేఖ తెలిపారు. గత పాలకుల హాయంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్నబియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గత టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి కొండ సురేఖ తెలిపారు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## భద్రకాళి ఆలయంలో డైరెక్టర్ జరతి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ





**వరంగల్ జై భీమ్ న్యూస్**

భద్రకాళి దేవస్థానం ఆవరణలో భద్రకాళి దేవస్థానం డైరెక్టర్ జరతి వెంకటేశ్వర్లు దంపతుల శుక్రవారం దేవస్థానం ప్రసాద వితరణ దాతలుగా దేవస్థానం ఆవరణలో ఉన్నటువంటి భక్తులందరికి ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రకాళి దేవస్థానం డైరెక్టర్లు ఓరుగంటి పూర్ణ మోతుకూరి మయూరి-రాము, తొణుపునూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు

## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

**మూడు పబ్బసులపై ఈగిల్ టీమ్ కేసు**

**హైదరాబాద్,జులై 18(జై భీమ్ న్యూస్):**

మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాటు- చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేరొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని పబ్ యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది..

# దొంగిలించబడిన ద్విచక్ర వాహనాలను యజమానులకు అప్పగింత






**హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సితారెడ్డి**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కమీషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగి ఐపీఎస్ ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాలు తనిఖీ చేయడం వలన తెలంగాణ రాష్ట్రములో దొంగిలించబడిన 4 ద్విచక్రవాహనాలను సంబంధిత బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు. హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన గత 15 రోజులలో దొంగిలించి నడుపుతున్న 4 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటి అసలు యజమానులకు ( బాధితులకు) అప్పగించడం జరిగింది. మట్టెవాడకి చెందిన ఎం.సాయికోటేష్ కి చెందిన పల్సర్ ద్విచక్రవాహనం టీఎస్ 03 ఎఫ్ బి 3860 నెంబర్ గలది 2025 ఫిబ్రవరి నెలలో దొంగిలించినట్లు మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడింది. శుక్రవారం అట్టి వాహనం వాహన తనిఖీ లో పట్టుబడినది. దీనిని సంబంధిత భాదితునికి మట్టెవాడ పోలీస్ సమక్షంలో అందచేయడం జరిగింది. అలాగే ఈ నెల 16 వ తేదిన నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాటోత్ రవికి చెందిన పల్సర్ ద్విచక్రవాహనం దొంగిలించబడింది దీనిపై ఎస్ ఐ ఆర్ నమోదు కాలేదు. ఈ వాహనం కూడా నిన్నటి వాహన తనిఖీ లో పట్టుబడింది. ఈ వాహనాన్ని కూడా సంబంధిత భాదితునికి శుక్రవారం అప్పగించటం జరిగింది. అలాగే ఈ నెల 6వ తేదిన వనపర్తికి చెందిన టిఎస్ 32 బి 1808 స్ప్లెండర్ ద్విచక్ర వాహనం, 17 వ తేదీన భువనగిరి కీ చెందిన ఏపీ 24 ఏజి 7377 పల్సర్ వాహనాలను సంబంధిత భాదితులకు అందచేయడం జరిగింది. జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 14 దొందిలించిన ద్విచక్రవాహనాలను హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు పట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

# గుండెపోటుతో మరణించిన డీఎస్పీ మహేష్

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**



పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో డీఎస్పీగా పని చేస్తున్న మహేష్ గుండెపోటుతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హుజురాబాద్ లో శుక్రవారం ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకున్నారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హుజురాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయిందని గమనించిన ఆసుపత్రి వైద్యులు గంటకు పైగా సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. మహేష్ మరణించినట్టుగా ధృవీకరించడంతో మృతదేహాన్ని కరీంనగర్ తీసుకొచ్చారు. కాగా, ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ ఏసీపీగా పని చేస్తున్నారు. దీంతో మహేష్ హుజురాబాద్ లో ఉంటూ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో విధులు నిర్వర్తించేందుకు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. 1995 బ్యాచ్ కు చెందిన మహేష్ మరణ వార్త పోలీసులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విషాదం అలముకుంది.

# ఆర్టీసీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ని సన్మానించిన ఎంప్లాయ్ యూనియన్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈరోజు వరంగల్ ఆర్టీసీ డిస్పెన్సర్ లో పనిచేస్తున్న డాక్టర్ వి. మన్మోహన్ సింగ్ ని మర్యాదపూర్వక%శీ%గా కలిసి వారి యొక్క వైద్యవృత్తిలో చేస్తున్న సేవలను మరియు ఆర్టీసీ కార్మికుల పట్ల వైద్యపరంగా చేస్తున్న సేవలను కొనియాడుతూ టిబిఈఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో తరఫున వారిని అభినందించినారు. కలిసిన వారిలో టిబిఈఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో ప్రెసిడెంట్ లావుడియా గోవర్ధన్ నాయక్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ పరకాల డిపో సెక్రటరీ ఈ.ఆర్ ప్రసాద్ వారి యొక్క సేవలను కొనియాడుతూ డాక్టర్ వి. మన్మోహన్ సింగ్ కి టీ బీ ఈ ఎస్ ఎస్డైరీ ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, మితిన్ లు కలిసి ఘనంగా అభినందించారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతంను క్లాప్ కొట్టి ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన, గానం, దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతంను శుక్రవారం రోజున కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షులు , బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, డాక్టర్ పి కిషన్, డైరెక్టర్ అక్కెన భాస్కర్, కొరియోగ్రాఫర్ శ్రీనివాస్ కార్పొరేటర్ బండరమణ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, దుబాయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది**

**సంగెం మండలం, 17వ డివిజన్ కు చెందిన అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**





శుక్రవారం సంగెం మండలం, ఖిలా వరంగల్ మండలం 17వ డివిజన్ కు చెందిన పేద కుటుంబాలకు అశాలపల్లి క్రాస్ రోడ్ లోని కూచన గార్డెన్స్ నందు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని, గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉందన్నారు.నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం నిరంతరమైన ప్రక్రియ అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.నాలుగు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు ను తీసుకున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతి కొరకు మహిళా డైరీ, స్కిన్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.

# సీసీటీవీ ఫుటేజీలో అడ్డంగా బుక్కయ్యాడు

**మల్లన్నకే మస్కా కొట్టాలని చూసిన ఆలయ ఉద్యోగి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం ఆలయంలో వరుస దొంగతనాలు సంచలనం రేపుతున్నాయి. సాక్షాత్తు శ్రీశైలం ఆలయంలో పనిచేసే పరిచారకుడే తన చేతివాటం ప్రదర్శించాడు. శ్రీశైలం ఆలయంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ నుంచి 24,200 రూపాయలను దొంగలిస్తూ అధికారులకు పట్టుబడ్డాడు. రోజువారి భద్రతా చర్యలలో భాగంగా శ్రీశైల క్షేత్ర పరిధిలోని వివిధ ప్రదేశాలలో మొత్తం 600 కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతీరోజు ఆలయ ఈఓ శ్రీనివాసరావు పలుమార్లు సి.సి. కెమెరాల పుటేజీలను పరిశీలిస్తూ సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేస్తుంటారు. ప్రధానంగా క్యూ కాంప్లెక్సు, క్యూలైన్ల నిర్వహణ, ప్రధానాలయం, ప్రసాదాల విక్రయ కేంద్రం, అన్నప్రసాద వితరణ, పారిశుద్ధ్యం, కల్యాణకట్ట, వలయ రహదారి, పాతాళ గంగ మొదలైన ప్రదేశాలను తరచుగా సి.సి. కెమెరాల ద్వారా ఈఓ శ్రీనివాస రావు పరిశీలిస్తుంటారు.

# జిల్లా కలెక్టరు కు వినతి పత్రం ఇచ్చిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి**

**జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలను విజ్ఞప్తి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి. రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ దృష్టికి వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ని కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని ఇప్పటివరకు పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందజేయాలి. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలి. జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం గతంలో రెండు సొసైటీలకు కేటాయించిన భూమిని అన్యక్రాంతం కాకుండా ఆర్డీవోలతో సమావేశం ఏర్పాటుచేసి కాపాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్‌పల్లిలో టిబి ముక్త అభియాన్ కార్యక్రమము

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**


దోమ మండలం బాస్ పల్లి సబ్ సెంటర్ పరిధిలో, బాస్ పల్లి, ఊట్ పల్లి, పోతిరెడ్డిపల్లి, బాస్ పల్లి తండాలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధీ, రక్తపోటు, హెచ్ఐవి, ధూమపానము, మధుమేహము, తదుపరి వ్యాధులపై అవగాహన కల్పించినారు. అవసరమైన వారికి సీవై - టీబీ టెస్ట్ డోస్ 20 మందికి ఇచ్చారు. ఎక్స్రే పరీక్షకు 35 మందినీ పంపించారు. జిల్లా వైద్యాధికారులు రవీంద్ర మాట్లాడుతూ.. వారికి అవసరమైన పరీక్షలు చేయించి, 15 రోజుల పైబడిన వారికి దగ్గు, ఛాతిలో నొప్పి, జ్వరము, బరువు తగ్గుట, ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమల పరీక్ష చేయించుకోవారన్నారు. పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు రూ. 1000 ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడుననీ అన్నారు. మరియు వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించనున్నారు. అదే విధంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం 100 రోజులు టిబి అవగాహన కల్పించబడుతుందని, సర్వే చేయించి 230 మంది పేషెంట్స్ ను గుర్తించారు. ఇందులో 35 మంది పేషెంట్లు ఎక్స్రే కు వికారాబాద్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ కు పంపించారు. వారికి మందులు సరఫరా చేస్తామని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ బాస్ పల్లి క్యాంపులకు వచ్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దోమ డాక్టర్ రజిత, హెచ్ ఈ ఓ ప్రభు లింగం, ఎంఎల్ హెచ్ పీఎస్ లు భార్గవి, శ్రీకాంత్, చందర్, సూపర్వైజర్లు సరస్వతి, గోపాల్, టిబి హెల్త్ విజిటర్ రాజు నాయక్, మరియు ఏఎన్ఎ%శీ% యాదమ్మ, ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# కేయూ వీసీతో పాటు పలువురు అధికారులకు ఘన సన్మానం




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ యూనివర్సిటీ 23వ కాన్వకేషన్ విజయవంతంగా నిర్వహించిన కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డిని, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంని, ఓ.ఎస్.డి, కాన్వకేషన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ ప్రో మల్లారెడ్డిని, పరీక్షల నియంత్రణ అధికారి ప్రో రాజేందర్ ని కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థుల బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. కాన్వకేషన్ విజయవంతంగా నిర్వహించుటకు ప్రతి కమిటీలో ఉన్న యూనివర్సిటీ ప్రొఫెసర్ల, నాన్ టీచింగ్, అందరికీ కాకతీయ యూనివర్సిటీ పిహెచ్డి స్కాలర్స్ తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది. యూనివర్సిటీ అభివృద్ధి కోసం ప్రగతి కోసం యూనివర్సిటీ అధికారులు ఏ కార్యక్రమం తీసుకున్న పరిశోధక విద్యార్థుల తరపున సహకారం ఉంటుందని తెలియజేయడం జరిగింది. పరిశోధక విద్యార్థులకు పరీక్షల విభాగంలో స్కూటీని ఇవ్వాలని వీసీని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన వీసీ త్వరలో తమ నిర్ణయం వెల్లడిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు అంకిల్ల శంకర్, పసుల జానకి, కల్లపల్లి ప్రశాంత్, పాషా, నమిల సుమన్, మేకల శ్రీకాంత్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా విభాగాన్ని రక్షించండి

**ఆకుల శ్రీనివాస్‌ని కఠినంగా శిక్షించాలి**
**అర్హత కలిగిన రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమించాలి**




హన్మకొండ (కేయూ) జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయంలోని విద్యా కళాశాల విద్యార్థులు గత కొన్ని రోజులుగా వారూ ఎదుర్కొంటున్న సమస్యల మీద ఇన్చార్జి ప్రిన్సిపల్ మనోహర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కానీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ మనోహర్, విద్యా కళాశాల సమస్యల పట్ల అవగాహన లేని కారణంగా,తమ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని, తక్షణమే తమ సమస్యలను పరిష్కరించే అవగాహన కలిగిన నూతన ప్రిన్సిపాల్ నీ నియమించాలని, అదేవిధంగా కళాశాలలో పార్ట్ టైం లెక్చరర్ ఆకుల శ్రీనివాస్ మహిళా విద్యార్థుల పట్ల పలుమార్లు అవమానకర రీతిలో ప్రవర్తించారని, మానసికంగా మహిళా విద్యార్థులను వేధిస్తున్నారని, తక్షణమే అతన్ని విధుల నుండి తొలగించాలని మేము గతంలోనే రిజిస్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ జాప్యం జరగడంతో ఈరోజు రిజిస్టర్, వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకోవెళ్ళగా,దీనిపై వైస్ ఛాన్సలర్ సానుకూలంగా స్పందించారని, కానీ తాము వారి నుండి చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తక్షణమే నూతన ప్రిన్సిపల్ నీ నియమించాలని, ఆకుల శ్రీనివాస్ లెక్చరర్ తొలగించాలని, లేనిపక్షంలో తామందరం తరగతులను బహిష్కరిస్తామని విద్యార్థులు రిజిస్టర్ మరియు వైస్ ఛాన్సలర్ కి ఈ సందర్భంగా స్పష్టం చేయడం జరిగింది.

# ఇంటి గోడ మీద పడి ఇద్దరు కూలీలు మృతి

మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్

ఇంటి గోడ మీద పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బావనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కోటపల్లి ఇంటి గోడ (హౌస్ వాల్) మీద పడటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బావనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు ఇందిరమ్మ ఇల్లు (ఇందిరమ్మ హౌస్) మంజూరు కాగా పాత ఇంటిని కూల్చేవేసేందుకు కోటపల్లి మండలకేంద్రానికి చెందిన కూలీలు పని చేస్తున్నారు. శుక్రవారం ఇంటి కూల్చివేత పనులు చేస్తుండగా ఆ ఇంటి గోడ ఒక్కసారిగా రెడ్డి మధునయ్య, శేగం తిరుపతిల పైన పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే 108 అంబులెన్స్ లో చెన్నూర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. కూలీ పనులకు వెళ్లి ఇద్దరు మృతి చెందటంతో కోటపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. సంఘటన స్థలాన్ని కోటపల్లి ఎస్సై రాజేందర్ సందర్శించి వివరాలు సేకరించారు.



# మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు

**వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దెందుకు కంకణబద్ధులు అవుదాం**
**అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ**

వరంగల్, (జై భీమ్ న్యూస్)

మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ,నగర మేయర్ గుండు సంధ్యారాణి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్,ఏసీపీ శుభం,ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.... మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. గత సంవత్సరం 95% మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100% మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ...బల్దియా తరఫున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి రైతుల కోసం సాగు నీటి కాలువల వెంబడి పాదయాత్ర చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**తెలంగాణ వచ్చిందే నీళ్లు కోసం, అలాంటిది అదె నీళ్ళ కోసం రైతులు అరిగోసలు పడుతున్నారు**
**కెసిఆర్ పాలనలో రైతుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపితే ఈ కాంగ్రెస్ పాలన వారి కుటుంబాల్లో కడుపు మంట నింపుతుంది**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్


నాడు రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ముందు చూపుతో రైతుబంధు, రైతు బీమా పెడితే దానిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మూలన పడేసింది. కనీసం రైతులకు, సాగునీరు, కరెంటు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. పంటలకు కనీసం ఎరువులు కూడా అందియ్యలేని స్థితిలో ఉంది. నాడు పాలకుర్తి నియోజకవర్గంలో రైతులు బాగుపడాలని రిజర్వాయర్‌ల కోసం 370 కోట్లు కేటాయించేలా కృషి చేస్తే ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పనులు ముందుకు సాగడం లేదు. చెన్నూరు రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి అయ్యాయి. పాలకుర్తి రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి అయ్యాయి. ఉప్పుగల్లు రిజర్వాయర్ 0.35 టియంసి సామర్థ్యం. చెన్నూరు రిజర్వాయర్ 0.58 టియంసి సామర్థ్యం. పాలకుర్తి రిజర్వాయర్ 0.25 టియంసి సామర్థ్యంతో రిజర్వాయార్లు నిర్మిస్తే పాలకుర్తి నియోజకవర్గంలో 77 వేల 890 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఘనపూర్ రిజర్వాయర్ నాలుగు మెయిన్ కాలువ ద్వారా గోదావరి జలాలతో నింపె చెరువులు దేవరుప్పల - ధర్మవరం, కడవెండి, దేవరుప్పల. పాలకుర్తి - గూడూరు, తిరుమలగిరి, శాతాపురం, బమ్మెర, చెన్నూరు, మంచుప్పుల, శాతాపురం, లక్ష్మీనారాయణపురం, విస్నూర్, వల్మిడి. కనీసం ఈ ప్రభుత్వానికి ఎప్పుడు సమీక్ష చేయాలో కూడా తెలియదు. రైతులందరూ నాట్లేసుకున్నాక సమీక్షలు పెడితే ఏం లాభం ? గతంలో మే నెలలో అధికారులతో సమీక్ష పెట్టి జూన్ 1 కల్లా నీటిని విడుదల చేసి రైతులకు మేలు చేసింది మా ప్రభుత్వం. గతంలో ఎండాకాలంలో కూడా చెరువులు మత్తళ్ళు దూకేవి. మార్పు మార్పు అని మోసం చేసిన ఈ ప్రభుత్వ నిరక్ష్యం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో 519 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి. రైతును రాజు చేసి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది కేసీఆర్. అయితే ఆ రైతు కుటుంబాల్లో కన్నీళ్లు మిగిల్చింది ఈ రేవంత్ ప్రభుత్వం. ఇకన్నైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు సాగునీరు వెంటనే ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. కొడకండ్ల మండలంలో లక్ష్మక్కపల్లి పల్లి కాలువ పనులు ఆగి రెండు ఏండ్లు అయినా ఎందుకు పట్టించుకోరు. పాలకుర్తి, వావిలాల, ముత్తరం, గుండా పెద్దవంగర మండలానికి సాగు నీరు అందించేందుకు కాలువలు ప్రారంబిస్తే కొండాపురం వరకు వచ్చి ఆ పనులు కూడా ఆగి పోయాయ్, రాయపర్తి మండలంలో కొండూరు, పోతిరెడ్డి పల్లి, తిరుమలయపల్లి, కేశవాపురం కాలువ పనులు ఎందుకు ఆగి పోయినాయ్, భూసేకరణ కూడా జరిగి రైతులకు డబ్బులు ముట్టిన పనులు ఎందుకు జరగటం లేదు అని కాంట్రాక్టర్ లను అడిగితే బిల్లులు రావటం లేదు అని అంటున్నారు. ఇవి అన్ని పూర్తి అయితే ఇప్పటికే పాలకుర్తి సస్యశ్యామలమై ఉండేది. కావాలనే ఈ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో రైతులను ఆగం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ పనులు ప్రారంభంకి 3 నెలల ముందే సమీక్షలు నిర్వహించి నీళ్ళు, ఎరువుల కొరత లేకుండా చేసేవాళ్ళం. దేవాదుల, ఎస్సార్ ఎస్పి నీళ్ళు ఎందుకు రావటం లేదు. రెండు ఏండ్లుగా దేవరుప్పుల, పాలకుర్తి మండలలలో కాలువల్లో చుక్క నీరు లేక రైతులు ఆగం కావటం మీ కండ్లకి కనబడటం లేదా? ఇప్పటికే ఈ ప్రభుత్వం ఒకసారి రైతు బంధు ఎగ్గొట్టింది. రుణమాఫీ అని మోసం చేసి 40 % శాతం ఎక్కువ రుణమాఫీ కాలేదు. అన్ని పంటలు బోనస్ అని బోగస్ మాటలు మాటలు చెప్పి ఇప్పటికే రైతులను మోసం చేసారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని అవి కూడా సరిగ్గా ఇవ్వటం లేదు. దేవరుప్పుల మండలంలో యశ్వంతపూర్ వాగులో 365 రోజులు నీలు ఉండేవి. వారం రోజుల్లోగా నీళ్లు వదలక పోతే ఈ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు, రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకు దిగుతాం.

# సీతారాంపురంలో వలస గేదెల పాల వ్యాపారం

**అధికారుల జోక్యం కోసం గ్రామ యువకుల డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్

నెల్లికుదురు మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఇటీవల చుట్టుపక్కల గ్రామాల నుండి వలస వచ్చిన గేదెలను అక్రమంగా కబంధ హస్తాల్లో బంధించి, వాటి నుండి పాలు దోచి స్థానికంగా, చిన్ననగరంలో విక్రయించడంపై గ్రామ ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అక్రమ కార్యకలాపంలో సీతారాంపురం గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు చురుకుగా పాల్గొంటున్నారని సమాచారం. వీరు చట్టవ్యతిరేకంగా మేతనివ్వకుండా, గేదెలను కట్టేసి పెడుతూ పాలను దోచుకుంటున్నారని గ్రామ యువకులు తెలిపారు. ఈ నేపథ్యంలో బాధిత గేదెలకు న్యాయం జరగాలని, అలాగే ఈ అక్రమ దందాకు పాల్పడుతున్న వారిపై సంబంధిత పశుసంవర్ధక శాఖ, పోలీసు శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు కోరుతున్నారు.



# తీన్మార్ మల్లన్న పై దాడి కేసులో కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయాలి

**తీన్మార్ మల్లన్న పై దాడి ముమ్మాటికీ బీసీ లపై జరిగిన దాడి గానే భావిస్తాము డాక్టర్ మేడారపు సుధాకర్ డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్ తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం**

**హన్మకొండ జిల్లా (కేయూ) జై భీమ్ న్యూస్**

బీసీ ఉద్యమ గొంతుక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి జరిగి వారం రోజులు కావస్తున్నా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరియు దాడికి పాల్పడిన జాగృతి గుండాలపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్ లు అన్నారు. కేయూలో జరిగిన తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ లో తెలంగాణ సమాజం చూస్తుండగా తెలంగాణ జాగృతి గుండాలు దాదాపుగా 50 మంది దాడులకు పాల్పడుతూ, మల్లన్న ను గాయపరుస్తూ, హత్యాయత్నం చేశారని అయిన కూడ పోలీసులు కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయలేదని తక్షణమే ఆమె మీద కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, దేశం నివ్వెరపోయే విధంగా, తెలంగాణ మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా మహిళ అయిన కల్వకుంట్ల కవిత మద్యం కేసులో అరెస్ట్ అయి తెలంగాణ పరువు తీసేందే కాక మహిళలు రాజకీయాల్లోకి రావద్దా అని మొసలి కన్నీరు కారుస్తూ దాడి చేపించింది నేనే అని బాహాటంగా ఒప్పుకుంది అని అన్నారు, బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడాన్ని ఓర్చుకోలేక ఇలాంటి దాడులకు తెగబడడం బీసీ సమాజం క్షమించదని హెచ్చరిస్తూ ఇకపై బీసీల మీద మీరు చూపించే ప్రేమ ధృతరాష్ట్రుడి ప్రేమగానే భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం కేయూ నాయకులు ఎండి మహబూబ్ పాషా, అభిరామ్ రమేష్, దండు రమేష్ చంద్ర, మధు, సాయి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు







**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు, వివోఏలకు స్టీల్ బ్యాంకు కిట్ల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి, మానవాళికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో స్టీల్ బ్యాంకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకు బాధ్యతలను నిర్వర్తిస్తారని, గ్రామాలలో స్టీల్ బ్యాంక్ నిర్వహణకు వారే బాధ్యులని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ కార్యము జరిగిన వీటిని వినియోగించుకునేలా వివోఏలు కృషి చేయాలన్నారు. మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి హానికరంగా, విషంగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అందరూ కూడా స్టీల్ వస్తువులనే వినియోగించాలని సూచించారు. ఫంక్షన్స్ లో ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ లేదంటే మోదుగు ఆకు విస్తర్లను వాడాలన్నారు. ప్లాస్టిక్ ను వాడొద్దు అని కోరారు. నియోజకవర్గంలో 340 హోటల్స్ ఉండగా వాటికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉన్న 49 హోటళ్లకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత పదేళ్లలో పేదలకు ఇల్లు రాలేదని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అర్హుల జాబితాను రూపొందించి ఇస్తే తాను వారికి ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్ల వరకే ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణం లో ఇల్లు కట్టుకొని ఇబ్బందులు పడొద్దని కోరారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమచేసినట్లు తెలిపారు. నివాస గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళా సంఘాల పేర్లతో బస్సులు ఇవ్వనున్నామని, వాటికీ ఓనర్లుగా మహిళా సంఘాలనే చేయబోతున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నిధులు లేకున్నా ప్రజా సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో పథకాలను అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.... మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక రోగాల బారిన పడతారని, వివోఏలకు స్టీల్ బ్యాంకు ద్వారా స్టీల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు, మహిళలకు స్టీల్ బ్యాంక్ కిట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నారాయణగిరి నుండి కొత్తకొండ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎర్రబెల్లి గ్రామం వద్ద నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ములుకనూరులోని రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మొక్కలు నాటారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను మంత్రి, కలెక్టర్ లు సందర్శించి ఇక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముల్కనూరు నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఆర్డీవో మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఎపికన్నా..కెసిఆర్ హయాంలోనే దోపిడీ

మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు- వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## భూటన్ లో భారత నాట్య అవార్డు పొందిన రామారపు ధనశ్రీకి సన్మానం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగల సంఘం ఆధ్వర్యంలో ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన రామారపు ధనశ్రీకి సన్మానం చేశారు. రామారపు రాజు, సంధ్య ల మొదటి సంతానం అయిన ధనశ్రీ చిన్నప్పటినుండి నాట్యంపై ఆసక్తితో భారతనాట్యం నేర్చుకుంది. తెలంగాణ రాష్టంలో, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్టాలలో నే కాకుండా భూటన్ దేశంలో కూడా ప్రదర్శన చేశారు. ధనశ్రీ చేసిన ప్రదర్శనకు భూటన్ లోని తింపునగర బౌద్ధ ఆలయంలో జరిగిన సాం స్కృతిక కార్యక్రమంలో ఆమె కూచిపూడి నాట్య ప్రదర్శన అందరిని అబ్బురపరిచింది. అందుకు గాను భూటన్ భారత నాట్య అవార్డు పొందింది. భవిషత్తులో ఇలాంటి ప్రదర్శన లు అనేకం ఇవ్వాలని ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్ల శ్రీనివాస్ కోరారు. ధనశ్రీని కాకతీయ యూనివర్సిటీ విశ్రాంతి భవనంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, దయాకర్, ప్రతాప్, మొగిలి, ప్రకాష్, భాస్కర్, సేవ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డీసీపీ



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శుక్రవారం మామూనూరు డివిజన్ పరిధిలోని ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సంబంధిత స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పస్తం శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను,రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయని అడిగి తగిన సూచనలు సిబ్బందికి తెలిపారు.అయన వెంట మామునూరు ఏసిపి వెంకటేష్, పర్వతగిరి సీఐ రాజగోపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులతో సమావేశమైన కన్నల్లి కృష్ణప్ప



**కోలార్ జిల్లా (కర్ణాటక) జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక సమన్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణప్ప కోలారు జిల్లాకు వెళ్ళి దళితుల సమస్యలపై చర్చించేందుకు సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడిన కన్నల్లి కృష్ణప్ప దళితులకు ప్రభుత్వం తరపున రావలసిన పలు పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో కర్ణాటక సమన్యాయ కమిటీ జిల్లా అధ్యక్షుడు యల్లేష్, జిల్లా మహిళా నాయకురాలు నాగమణి, కోలార్ నగర రత్నమ్మ, నీల, అస్లాం సాధిక్ పాషా, పీర్ సాబ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓయూ పీహెచ్డీ ప్రవేశాల్లో వర్గీకరణ చట్టం అమలు చేయాలి

**వలిగొండ నరసింహ**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా ఓయూ పీహెచ్డీ ప్రవేశాలలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయాలి అని ఓయూ రీసెర్చ్ స్కాలర్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వలిగొండ నరసింహ పత్రిక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,సామాజిక న్యాయానికి కట్టుబడి ఎస్సీ కులాల లోని అందరికీ తమ జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎవరి వాటా వారికి దక్కడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం చేయడం జరిగింది, సీఎం రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు ఓయూ పీహెచ్డీ ప్రవేశాల్లో వర్గీకరణ చట్టాన్ని అమలు చేసి ఎస్సీ కులాలలోని విద్యార్థులు అందరికీ న్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ యంత్రాంగంనీ కోరడం జరిగింది.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem



# 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్

తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష -టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.




# గ్రామీణ నేపథ్యంతో వచ్చిన.. కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ

అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు. రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది. వ్యంగ్యం, సామాజిక వ్యాఖ్యానం ఇందులో కీలకం. గ్రామీణ నేపథ్యం, అక్కడ అమాయకత్వం నింపుకొన్న పాత్రలు, అవి పండించే స్వచ్ఛమైన హాస్యం, డ్రామా చాలావరకూ సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. దేవుడంటే నిజమో, అబద్ధమో కాదు... నమ్మకం అని చెప్పిన తీరు, సృష్టించడమే కాదు, నాశనం చేయడం కూడా కష్టమే అని అని చెప్పిన వైనం ఆలోచింపజేస్తుంది. చాలావరకూ నిజాయతీగా చేసిన ఓ మంచి ప్రయత్నం అనిపిస్తుందీ సినిమా. అయితే చెప్పాలనుకున్న విషయాన్ని గాఢంగా, లోతుగా చెప్పడంలోనే తడబాటు కనిపించింది. అటు హాస్యానికి, ఇటు- సామాజికాంశాలకు సమన్యాయం చేయలేకపోయింది. ప్రథమార్ధం అంతా ఊరినీ, అందులోని పాత్రల్ని పరిచయం చేస్తూ సరదాసరదాగా సాగుతుంది. గడ్డివాము దగ్గర వ్యవహారం, విరామానికి ముందు సన్నివేశాలతో కథలో చోటు-చేసుకునే మలుపులు సినిమాని ఆసక్తికరంగా మార్చేస్తాయి. ద్వితీయార్ధంలో తాత్వికత ఎక్కువగా కనిపిస్తుంది. హాస్యం పాళ్లు తగ్గడం, కథ ఓ థ్రిల్లర్‌గా మలుపు తిరగడం, అవి వాస్తవికతకి దగ్గరగా లేకపోవడంతో సినిమా గాడి తప్పినట్టుగా అనిపిస్తుంది. అప్పన్నని దేవుడిగా మార్చే సన్నివేశాలు, నమ్మకాన్ని నాశనం చేయాలని కథానాయకుడు చేసే ప్రయత్నాలు, అవి బెడిసికొట్టే వైనం సినిమాటిక్‌గా అనిపిస్తాయి. ప్రేక్షకుడి కాలక్షేపానికి మాత్రం లోటులేదు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

**ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం**
**స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది**
**బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్**

**హైదరాబాద్,జులై 18(జై భీమ్ న్యూస్):**

హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి

తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

# సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

**సత్యలోకం నుంచే విశ్వంభర మొదలు**
**స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు వశిష్ట**

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?' అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్‌ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్‌ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు- సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

